బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలి : ఎస్టీయూ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కే జోగా రావు డిమాండ్ చేశారు. ఆదివారం రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి డి శ్యామ్ అధ్యక్షతన అమర్ భవన్ లో నిర్వహించారు ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కె.జోగారావు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు మూడు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం వల్ల వారంతా అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. వెంటనే పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శ్యామ్ మాట్లాడుతూ బోధ నేతర పనులతో ఉపాధ్యాయులను ఒత్తిడి గురిచేయడం, పని భారం పెంచడం మానుకోవాలని, అలాగే ఇటీవల నిర్వహించిన వర్క్ అడ్జస్ట్మెంట్ లో అసంబద్ధతలను సరి చేయాలన్నారు. జీవో నెంబర్ 117 ను రద్దు చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ వి. గోవిందరావు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి చెప్పాడ.సూరిబాబు జిల్లా ఉపాధ్యక్షులు స్వామి, జిల్లా ఆర్థిక కార్యదర్శి మురళి, జిల్లా కార్యదర్శిలు రవి, రాంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ గేమ్స్ లో గురుకుల పాఠశాల విజయ కేతనం

విశాలాంధ్ర-వేపాడ: విజయనగరం జిల్లా కేంద్రం విజ్జి స్టేడియంలో శనివారం జరిగిన జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీల్లో మండల కేంద్రమైన వేపాడ శివారు బక్కు నాయుడు పేటలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినిలు విజయకేతనం ఎగరవేశారని పాఠశాల ప్రిన్సిపల్ ఫ్లోరెన్స్ తెలిపారు. ఈ అథ్లెటిక్స్ గేమ్స్ లో 40 పాఠశాలలకు చెందిన 2వేల మంది విద్యార్థినిలు పాల్గొన్నారన్నారు. ఈ స్టేడియంలో అండర్-14,అండర్-16,అండర్-17,అండర్-18,అండర్-20 కి సంబంధించి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించగా వేపాడ గురుకుల పాఠశాల విద్యార్థినిలు అథ్లెటిక్స్ గేమ్స్ లో అండర్-16 లో నీహారిక జావెలిన్ త్రోలో 14.5 మీటర్లు దూరం వేసి ప్రథమ బహుమతి సాధించగా, శిరీష అనే విద్యార్థి డిస్క్ త్రోలో 13. మీటర్లు దూరం వేసి ప్రథమ బహుమతి సాధించారు. అలాగే శిరీష అనే విద్యార్థిని 100 మీటర్లు అడల్స్ లో కూడా ప్రథమ బహుమతి సాధించింది. అలాగే హర్షిత 100 మీటర్లు రన్నింగ్ లో తృతీయ బహుమతి సాధించింది. అలాగే ఈ విద్యార్థినిలందరూ ఏలూరులో జరగబోయే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకి ఎంపిక అవడం పట్ల వేపాడ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ టీ.ఎం. ఫ్లోరెన్స్ విద్యార్థునిలను అభినందించారు. విద్యార్థునిలకు ఆటలలో కోచింగ్ ఇచ్చిన పి.ఇ.టీ అరుణ, పీడీ అది లక్ష్మిలను అభినందించారు.

చదవడం మాకిష్టం

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో తెర్లాం శాఖా గ్రంధాలయం లో ఆదివారం చదవడం మాకిష్టం అనే కార్యక్రమాన్ని నిర్వహించడం అయింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులు గ్రామరు , క్విజ్ పోటీలు మరియు అబ్దుల్ కలాం జీవిత చరిత్ర విద్యార్థి చదవగ విద్యార్థీ , విద్యార్థునులు వినియున్నారు.ఈ కార్యక్రమానికి 12 మంది విద్యార్థులు పాల్గొన్నారు అని స్థానిక గ్రంధాలయ అధికారి సి.హెచ్ కృష్ణమూర్తి తెలిపారు.

ఎన్టీఆర్ విగ్రహం ఎదుట టీడీపీ నిరసన శిబిరం వేయకుండా అడ్డుకున్న పోలీసులు

బేబీ నాయన ఆగ్రహం ఎన్టీఆర్ విగ్రహం దగ్గర ఉద్రిక్తత

విశాలాంధ్ర-బొబ్బిలి : టిడిపి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గ చర్యలు చర్యలపై ఆదివారం పట్టణం దక్షిణ దేవుడు సెంటర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబీనాయన, టిడిపి పట్టణ అధ్యక్షులు శరత్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు నిరసన దీక్ష శిబిరం ఏర్పాటు చేశారు. పట్టణ సీఐ నాగేశ్వరావు ఆధ్వర్యంలో నిరసన దీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేయకుండా అడ్డుకున్నారు. కొంతసేపు పట్టణ సిఐ నాగేశ్వరరావుకు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబి నాయనా స్వల్ప వివాదం చోటు చేసుకుంది. తమ నాయకుడిని అక్రమంగా అరెస్టు చేశారని నిరసన తెలియజేసుకుని హక్కును హరించడం ధర్మార్థం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి పోలీసులు చేత అక్రమ ఆంక్షలు విధించడం దుర్మార్గమని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇది ఎక్కడ రాజ్యాంగమని ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. అనంతరం రాజా ప్యాలస్లో టిడిపి నాయకులకు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబి నాయన పూలదండలేసి నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టారు.

ఎన్సీబీసి సమావేశాలకు హాజరు కానున్న ఎంపీ బెల్లాన

విశాలాంధ్ర-విజయనగరం : ఈ నెల 13 న ఢిల్లీలో జరిగే జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ (నేషనల్ కమిషన్ ఫర్ బ్యాక్వర్డ్ క్లాసెస్ - ఎన్.కి.బి.సి) సమావేశానికి ఎంపీ బెల్లాన చంద్ర శేఖర్ హాజరు కానున్నారు. దేశవ్యాప్తంగా వివిధ కులాలు తమను ఓబీసీ జాబితాలో చేర్చాలని చేసిన విజ్ఞప్తులను ఈ కమిషన్ పరిశీలించనుంది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుంచి తూర్పు కాపు, శిష్ట కరణం, కళింగ కోమటి, కళింగ వైశ్య, సొండి, అరవ తదితర కులాలు నుంచి, తమను ఓబీసీ జాబితాలో చేర్చాలని విజ్ఞప్తులు అందాయి. ఈ నేపథ్యంలో జరుగుతున్న కమిషన్ కీలక సమావేశానికి హాజరు కావాలని, ఓబీసీ కమిటీ సభ్యులుగా ఉన్న ఎంపీ బెల్లానకు ఆహ్వానం అందింది. ఈ నెల 13 ఉదయం 11 గంటలకు జరిగే ఈ సమావేశానికి ఆయన హాజరు కానున్నారు.

కిమిడి నాగార్జున హౌస్ అరెస్ట్

విశాలాంధ్ర-చీపురుపల్లి: టీడీపీ జిల్లా అధ్యక్షులు, చీపురుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కిమిడి నాగార్జునను ఆదివారం ఉదయం హౌస్ అరెస్ట్ చేశారు. ఉదయం నుంచే చీపురుపల్లిలోని నాగార్జున ఇంటి వద్దకు భారీగా చేరుకున్న పోలీసులు నాగార్జున ఇంటి పరిసరాల వద్దకు నాయకులను, కార్యకర్తలను వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. పోలీసులు సామాన్య ప్రజలకు సైతం ఆంక్షలు.. అటు వైపుగా ఎవరినీ వదలకపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న స్థానిక ప్రజలు పోలీసులు, ప్రభుత్వ వైఖరిపై టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

గజపతినగరంలో టిడిపి నిరాహార దీక్ష

విశాలాంధ్ర- గజపతినగరం: నారా చంద్రబాబు నాయుడు ను అక్రమంగా అరెస్టు చేసినందుకు ఆదివారం టీడీపీ కార్యాలయం వద్ద నిరాహార దీక్ష చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కే ఏ నాయుడు ను హౌస్ అరెస్ట్ చేయడంతో ఆయన సూచన మేరకు అసెంబ్లీ పోల్ కోఆర్డినేటర్ గోపాల్ రాజు నిరాహార దీక్షలో కూర్చున్న వారికి పూలదండలు వేసి ప్రారంభించారు క్లస్టర్ ఇంచార్జ్ రంధి చిన్న రామునాయుడు గేదెల మహేష్ పూలదండలు వేసి ప్రారంభించారు. ఈ దీక్షలో గజపతినగరం మండల పార్టీ అధ్యక్షులు అట్టాడ లక్ష్మీనాయుడు తెలుగు యువత పార్లమెంట్ అధ్యక్షులు వేమలి చైతన్య బాబు మాజీ ఎంపీపీలు గంట్యాడ శ్రీదేవి బెజవాడ రాజేశ్వరి పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి జి గోవిందరావు రాష్ట్ర రైతు కార్యదర్శి లంక బంగారు నాయుడు క్లస్టర్ ఇన్చార్జిలు ప్రదీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ

వేపాడ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అరెస్ట్ అన్యాయం అంటూ ఆయన అరెస్టుకు నిరసనగా మండల కేంద్రమైన వేపాడలో టీడీపీ శ్రేణులు శనివారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. మండలం పార్టీ అధ్యక్షులు గొంప వెంకటరావు పిలుపు మేరకు కాగడాలతో ర్యాలీ చేశారు. సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. అలాగే తప్పుడు కేజీల పెట్టి అధికార దుర్వినియోగానికి పాల్పడిన ప్రభుత్వాన్ని వెంటనే గద్దె దించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు గొర్లే నాగరాజు, సేనాపతి లీల అప్పారావు పల్లి ధనుంజయ, గొర్లే రమేష్, నాగళ్ళ సింహాచలం,సేనాపతి రాంబాబు తదితర్లు పాల్గొన్నారు.

తప్పు చేసిన వారెవరైనా శిక్షార్హులే...!

ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య

విశాలాంధ్ర-గజపతినగరం: చంద్రబాబుని అరెస్టు ప్రజాభిప్రాయం మేరకే చట్ట ప్రకారం జరిగిందని రాజకీయంగా ఏ దురుద్దేశంతో కాదని గజపతినగరం శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య ఆదివారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ పొరపాటు చేసిన వారు ఎవరైనా శిక్షార్హులే అని రెండు ఎకరాల భూమి ఉన్న చంద్రబాబు ఇన్ని కోట్ల రూపాయల ఆస్తులు ఎలా వచ్చాయన్నారు. తెలుగుదేశం పార్టీ ధర్నాలు నిరాహార దీక్షలు చేస్తే తద్వారా లబ్ధిపొందాలని చూడడం అవివేకం అన్నారు. తమిళనాడు జయలలిత జార్కండ్ సీఎం లు తప్పుచేసి ఇలాగే శిక్ష అనుభవించారన్నారు అధికారం చేపట్టిన వెంటనే ప్రజాధనాన్ని లూటీ చేసి సి మ్యాన్ సంస్థ ఒక ప్రతినిధి తో 371 కోట్లు దారాదత్తం చేశారు అన్నారు అనే వ్యక్తి ఏ విధమైన మాతో లావాదేవీలు జరపకుండాచేశారన్నారు 14 సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఏమి అభివృద్ధి చేశారన్నారు. చంద్రబాబు పార్టీ ఆలీబాబా దొంగలు ముఠా అని అన్నారు. దీనికి సంబంధించిన వారు అందరూ బయటకు వస్తారని ప్రజల డబ్బులు దోచుకోవడం ప్రజాస్వామ్యంలో అడ్డగోలుగా ఉందన్నారు ఐదు డిపార్ట్మెంట్లో అన్ని ఎంక్వయిరీలు చేసి బాబును అరెస్టు చేయడం జరిగిందన్నారు చంద్రబాబు హయాంలో ముద్రగడ పద్మనాభం కుటుంబాన్ని ఏ విధంగా చేశారో గుర్తులేదా అని ఎద్దేవా చేశారు మామను చెప్పులతో కొట్టించడం వంటి పనులు చేయలేదా అని ప్రశ్నించారు అలాగే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దొంగలకు సపోర్టుగా వెళ్లడం విడ్డూరంగా ఉందన్నారు ఇన్ని లక్షల కోట్ల రూపాయలు సంపాదించడం ఇందులో లోకేష్ బాబు వర్తిస్తాయని జగన్మోహన్ రెడ్డి చట్టపరంగా వెళ్తున్నారని అన్నారు కోర్టులు ఉన్నాయి నిజాయితీని నిరూపించుకో మనండి అని అన్నారు తప్పు చేసే ఎంతటి వారైనా శిక్ష అనుభవించక తప్పదు అన్నారు ఈ సమావేశంలో వైసిపి మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు వైసీపీ నాయకులు కరణం ఆదినారాయణ కర్రి రాము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతినే పూజించాలి

ఆశయ యూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రెడ్డి రమణ

విశాలాంధ్ర-గరివిడి: స్థానిక రైల్వే బ్రిడ్జి డౌన్ దగ్గర ఆశయ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి రమణ గరివిడిలో మట్టి వినాయకుల్ని తయారీ చేస్తున్న కలకత్తా బృందం లాల్ పాల్తో మాట్లాడారు. ప్రజలు మట్టి గణపతి కి జై కొడదాం పర్యవరణ పరిరక్షణే ప్రధాన్యం కల్పిద్ధాం అనే వాటిపై గణేష్ నవరాత్రులు చేస్తున్న యువత మరియు ప్రజలకు అవగాహన కల్పించాలని రెడ్డి రమణ అన్నారు. ప్రజలంతా భక్తిశ్రద్ధలతో జరుపుకున్న పండుగ హిందువులు అందరూ శాస్త్రపరంగా జరుపుకోవాలని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో పర్యవరణానికి తీవ్ర ముప్పే కలుగుతుందని, వాటి జోలికిపోవొద్దని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన విగ్రహాలు అనర్థదాయకమని తక్కువ ఖర్చు తక్కువ శ్రమతో తయారయ్యే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు విక్రయించేవారికి లాభాలు అధికం అందుకే ఈ విగ్రహాలు ఎక్కువగా విక్రయిస్తుంటారన్నారు. ఈ విగ్రహాలు నీటిలో అలస్యంగా కరుగుతాయని కాబట్టి ఉత్సవాలు నిర్వహించే వారు మట్టి వినాయకుణ్ని పెట్టేవిధంగా ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే మట్టి. వినాయక బొమ్మలు కావాల్సిన వారు గరివిడి రైల్వే బ్రిడ్జి కింద దొరుకుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మట్టి వినాయక తయారుదారులు, శివరాం గ్రామ యువత పాల్గొన్నారు.

అన్ని ఆధారాలతో చంద్రబాబు అరెస్టు

ఎమ్మెల్సీ సురేష్ బాబు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: స్కిల్ డెవలప్మెంట్ కుంభకోణం కేసులో అన్ని ఆధారాలతోనే సిబిఐ చంద్రబాబుని అరెస్టు చేశారని ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్బాబు తెలిపారు. మొయిదలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు అరెస్టుకు వైసిపి ప్రభుత్వానికి ఎటువంటి సంబం ధం లేదని చెప్పారు. జిఎస్టీ, ఇంటిలిజెన్స్, సెబీ, ఐటీ స్కిల్ డెవలప్మెంట్ సంబంధించి రూ.371 కోట్ల కుంభకోణంలో చంద్రబాబు పాత్ర ఉన్నట్లు తేల్చాయని చెప్పారు. దీనికి సంబంధించి భారీ మొత్తాన్ని విదేశాలకు తరలించి అక్కడ నుంచి 70 షెల్ కంపెనీల ద్వారా చంద్రబాబు లబ్ధిపొందారని చెప్పారు. ప్రజల సొమ్మును సొంత సొమ్ముగా భావించి ఇంతట ఆర్థిక నేరానికి పాల్పడిన చంద్రబాబుకి శిక్షపడి తీరాలని చెప్పారు. సమావేశంలో నాయకులు అట్టాడ శ్రీనివాసరావు, దవళ పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు

విశాలాంధ్ర-విజయనగరం : విజయనగరం రోటరీ క్లబ్ సెంట్రల్ అధ్వర్యం ఆదివారం రాజీవ్ క్రీడా ప్రాంగణంలో జరిగిన కబడ్డీ పోటీలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతిభ కనపరిచారని యువజన మాసోత్సవ చైర్మన్ శంకర్ రెడ్డి డైరెక్టర్ బలభద్రుని అశోక్ పేర్కొన్నారు వివిధ స్కూల్స్ నుండి 35 టీములు తో 450మంది విద్యార్థులు కబడ్డీ కార్యక్రమం లో పాల్గొన్నారు. ప్రెసిడెంట్ ఉడత్తు రాజేష్ కార్యదర్శి అరుణ్ సోదాని లు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని విద్యార్థులలో క్రీడా స్ఫూర్తి చాలా అవసరం అని తెలిపారు. కార్యక్రమంలో సంజయ్ కొల్లా మనోజ్ తదితరులు పాల్గొన్నారు

చంద్రబాబు నాయుడు అరెస్టుని నిరసిస్తూ గొంప మద్దతు దారులు నిరాహార దీక్ష

అరెస్టు చేసి స్టేషనుకి తరలించిన పోలీసులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అరెస్టుతో పాటు తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలపై పోలీసుల దాడులు, అక్రమ అరెస్టులకు నిరసనగా 'శృంగవరపుకోట జంక్షన్ వద్ద గల క్వాలిటీ హోటల్' ఎదుట తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ పిలుపు మేరకు ఆదివారం నిరాహార దీక్ష చేపట్టారు. నాయకులు, కార్యకర్తలు చంద్రబాబుని తక్షణమే విడుదల చేయాలంటు నినాదాలు చేశారు. అనంతరం సామూహిక నిరాహార దీక్ష లో పాల్గొన్న టీడీపీ నాయకులను అరెస్ట్ చేసి శృంగవరపుకోట పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ నిరాహార దీక్షలో వేపాడ మండల టిడిపి అధ్యక్షులు గొంప వెంకటరావు, జుత్తాడ రామసత్యం (ఎస్.కోట టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి), గుమ్మడి భారతి (ఎస్.కోట టీడీపీ నియోజకవర్గం మహిళా ఇంఛార్జి), ఇప్పాక త్రివేణి (జామి మేజర్ పంచాయతీ ఎక్స్ సర్పంచ్), శిరికి రమణ (ఆతవ ఎక్స్ సర్పంచ్), గనివడ సన్యాసి నాయుడు (వినాయకపల్లి సర్పంచ్), కిలపర్తి హరి (ఐటీడీపీ ఎస్.కోట టీడీపీ నాయకులు), కండిపల్లి రమేష్ (బానాది గ్రామ టీడీపీ పార్టీ అధ్యక్షులు), మాంచిన అప్పలసూరి (ఎక్స్ సర్పంచ్,ఆకుల సీతంపేట), తాడాన రమేష్ (ఎస్.కోట టీడీపీ ఎక్స్ ఎంపీటీసీ), కడగల సంతోష్, చిమ్మి శ్రీను (ఎస్.కోట టీడీపీ నాయకులు), గుమ్మడి రాంబాబు (బానాది టీడీపీ నాయకులు), మండ త్రినాథ్ (మామిడిపల్లి), పెందుర్తి అప్పల సూరి (జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు), ఇయ్యకుల ఈశ్వరరావు, అడపా లక్ష్మి, జవది రమణ (వెంకటరమణ పేట)టీ కనిసెట్టి సత్యం (వెంకటరమణపేట గ్రామ టీడీపీ పార్టీ అధ్యక్షులు), గోవాడ అప్పారావు (ఎక్స్ ఎంపీటీసీ, ఎక్స్ సర్పంచ్ సంతగైరంపేట) శృంగవరపుకోట నియోజకవర్గంలోని ఐదు మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చీపురుపల్లిలో సామూహిక నిరాహార దీక్షలు



విశాలాంధ్ర-చీపురుపల్లి: సెప్టెంబర్ 10: టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చీపురుపల్లిలో పార్టీ నాయకులు సామూహిక నిరాహార దీక్షలు చేపట్టారు. ఆదివారం ఉదయం నుంచి పోలీసులు ఎన్ని నిర్బంధాలు విధించి నప్పటికీ.. ఆంక్షలను తెంచుకుని నియోజకవర్గ ఇన్చార్జి కిమిడి నాగార్జున ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణ వద్ద టిడిపి నాయకులు రౌతు నారాయణ రావు, కుమిలి నాగేశ్వర రావు, సప్ప సూరప్పడు, కనీమెరక కృష్ణపిన్నింటి సన్యాసి నాయుడు, అరతి సాహు, గడే సన్యాసప్పాల నాయుడు, గంట్యాడ సత్యనారాయణ, వెంపడాపు లక్ష్మనాయుడు,బూర్లె శ్రీను,కంకిపాటి రామ రాజు,పిన్నింటి దుర్గారావు,పాండ్రంకి శ్రీను,బెల్లాన సత్యనారా యణ, నిరాహారదీక్షకు దిగారు. నాగార్జునకు మద్దతుగా నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. తక్షణమే చంద్రబాబునాయుడును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలునురెడ్డి గోవింద,గవిడి నాగరాజు, శనపతి శ్రీనివాస రావు,బలగం వెంకట రావు, బాణాన రామకృష్ణ నాయుడు,మీసాల నవీన్,కెల్ల రామారావు, గుసిడి సూర్యారావు,మీసాల శ్రీధర్,చల్ల శ్రీరామ్, మండల చైతన్య, ఆకుల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు గృహ నిర్బంధం

విశాలాంధ్ర-పార్వతీపురం: టీడీపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అరెస్టు దృష్ట్యా మాజీఎమ్మెల్యే,టీడీపీనేత బొబ్బిలి చిరంజీవులను రెండోరోజు కృష్ణపల్లి గ్రామంలో ఆయన ఇంటివద్ద గృహ నిర్బంధం చేసినట్లు ఎస్ఐలు దినకర్, సింహాచలంలు తెలిపారు. జిల్లా ఎస్పీ అదేశాలు సూచనలు మేరకు అప్రమత్తంగా ఉండి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు.ఆయన ఇంటి వద్ద పోలీస్ సిబ్బంది ఏర్పాటు చేశారు. చంద్రబాబును అరెస్టు చేయడం అక్రమం అని, ఆయనకు న్యాయం జరుగుతుందని చెప్పారు. ఇదిలా ఉండగా పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు విచ్చేసి చంద్రబాబుకు బెయిల్ ఇవ్వాలని కోరారు.

ముగ్గురు టీడీపీ నేతలు గృహ నిర్బంధం

విశాలాంధ్ర -సీతానగరం: టీడీపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అరెస్టు దృష్ట్యా మండలానికి చెందిన టీడీపీ అధ్యక్షుడు కొల్లి తిరు పతి రావు, ప్రధాన కార్యదర్శి రౌతు వేణుగోపాలనాయుడు, పోల సత్యనారాయణ(పి ఎస్ ఎన్) లను రెండోరోజు వారి ఇళ్లవద్ద గృహ నిర్బంధం చేసినట్లు ఎస్ఐ నీలకంఠం తెలిపారు. వారి ఇళ్ల వద్ద ఏఎస్ఐ లంక శ్రీనివాసరావు, హెచ్ సి సోమేశ్వరరావు లు ఉండి వారిని బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. గత రెండు రోజులుగా సీతానగరంమండలంలో అప్రమత్తంగా ఉండి, జిల్లా ఎస్పీ, సబ్ డివిజన్ పోలీస్ అధికారి, సిఐ అదేశాలు, సూచనలు మేరకు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. సిబ్బంది ప్రధానకూడలి వద్ద ఉండి ట్రాఫిక్ కు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

పోల సత్యనారాయణ గృహ నిర్బంధం



విశాలాంధ్ర-బెలగాం: టీడీపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అరెస్టు దృష్ట్యా టీడీపీ నేత పోల సత్యనారాయణ(పి ఎస్ ఎన్)ను రెండోరోజు ఆయన ఇంటివద్ద గృహ నిర్బంధం చేసినట్లు ఎస్ఐ నీలకంఠం తెలిపారు. ఏఎస్ఐ లంక శ్రీనివాసరావు ఆయన ఇంటి వద్ద ఉండి వారిని బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. గత రెండు రోజులుగా సీతానగరంమండలంలో అప్రమత్తంగా ఉండి, జిల్లా ఎస్పీ, సబ్ డివిజన్ పోలీస్ అధికారి, సిఐ అదేశాలు, సూచనలు మేరకు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు.

టీడీపీ కార్యాలయంలో రిలే నిరాహారదీక్ష...

విశాలాంధ్ర-కురుపాం: తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు , మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ ను వ్యతిరేకిస్తూ నియోజకవర్గంలో ఐదు మండలాల్లో నాయకులు, కార్యకర్తలు ఆదివారం కురుపాం తెలుగు దేశం పార్టి కార్యాలయం ఎదుట రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ,సిఐడి ,ముఖ్యమంత్రి తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు కు అక్రమ అరెస్టు లు చేసి ఆపలేరని అన్నారు. ఈదీక్ష లో పల్ల.రాంబాబు ,కిమిడి రామరాజు ,విశ్వనాథ్ ,శేఖర్ పాత్రుడు ,నందివాడ.క్రృష్ణ బాబు ,డొల్లు కిషోర్ ,తదితరులు పాల్గొన్నారు.

ఇన్చార్జి ఇంటి ఆవరణలో నిరసన దీక్ష

రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాల్సిన ప్రభుత్వమే శాంతి భద్రతలను సృష్టిస్తుందని ఆంధ్రప్రదేశ్ లో అంబేద్కర్ రాజ్యాంగాన్నికి ఈ ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని ఎద్దేవా చేస్తూ గుమ్మలక్ష్మీపురం జనసేన మండల అధ్యక్షుడు కద్రక మల్లేశ్వరావు ఆధ్వర్యంలో జనసేన శ్రేణులు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కళ్ళకు నల్ల బేడ్జిలతో ఒంటి కాళ్లపై నిరసన తెలిపి వినతిపత్రం అందజేశారు. అనంతరం టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తు నియోజకవర్గంలో టిడిపి శ్రేణులు వాళ్ళ అధినేతకు మద్దతుగా రోడ్లపైకి వస్తే వారిని అడ్డుకొని ఎక్కడక్కడ గృహనిర్బంధం చేయడంతో వారికి జనసేన శ్రేణులు సంఘీభావం తెలిపారు. ముందుగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి తోయక జగదీశ్వరి వారి స్వగృహంలో చేపడుతున్న సామూహిక నిరాహార దీక్ష శిబిరంలో వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం గృహ నిర్బంధంలో ఉన్న టిడిపి నాయకురాలు బిడ్డిక పద్మావతీకి సంఘీభావం తెలిపారుఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అధికారి అనిల్, యువరాజ్, భవానీ శివ తదితరులు పాల్గొన్నారు..

భూదేవి దీక్ష భగ్నం చేసిన పోలీసులు

విశాలాంధ్ర-సీతంపేట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ కు నిరసనగా ఆదివారం టిడిపి నాయుకురాలు పడాల భూదేవి సీతంపేట మెయిన్ రోడ్ లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల రిబ్బన్ నోటికి కట్టి తెలుగుదేశం పార్టీ నాయకులు మౌన దీక్ష చేపట్టారు.సమాచారం తెలుసుకున్న పోలీసులు దీక్ష ను బగ్నం చేసి అరెస్ట్ చేశారు. భూదేవి కి మద్దతు గా వచ్చిన టిడిపి నాయకులు బిడ్డిక జయలక్ష్మి, కుందంగి తేజోవతి, సవర మంగయ్య, సవర శిమ్మయ్య లను కూడా అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు బిడ్డిక దమయంతి నాయుడిని హౌస్ అరెస్ట్ చేయడం జరిగింది, అదేవిధంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మొగలింగం, హెచ్ ప్రసాద్, కూరంగి అజయ్ కుమార్, పవన్, బిడ్డిక చంద్రావు తదితరులను పోలీస్ స్టేషన్లో ఉంచి ఆదివారం సాయంత్రం విడిచిపెట్టడం జరిగిందని తెలిపారు.

అన్ని మండల కేంద్రాల్లో 144 సెక్షన్ అమలు : డీఎస్పీ

విశాలాంధ్ర-పార్వతీపురం/సీతానగరం/బలిజిపేట: టీడీపి అదినేత చంద్రబాబు నాయుడుకు విజయవాడ ఏసిబి కోర్టు 14రోజుల రిమాండ్ విధించిన దృష్ట్యా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అదేశాలు మేరకు సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లో 144 సెక్షన్ ఉత్తర్వులు ఆదివారం రాత్రినుండి అమలు చేస్తున్నట్లు డి.ఎస్పీ జి.మురళిధర్ తెలిపారు. పార్వతీపురం పట్టణంలో,పార్వతీపురం గ్రామీణ పరిదిలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని పట్టణ సిఐ కృష్ణారావు, గ్రామీణ సీఐ స్వామి నాయుడు,ఎస్ఐలు దినకర్, సింహాచలంలు తెలిపారు.సీతానగరం మండలంలోని కూడా 144సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఎస్ఐ నీలకంఠం తెలిపారు. బలిజిపేటలో కూడా అమలు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రశాంత్ కుమార్ తెలిపారు. ఇప్పటికే ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు టీడీపీ నేతల ఇళ్లవద్ద గృహ నిర్బంధం చేసిన సంగతి తెలిసిందే.సోమవారం టీడిపి నాయకులు నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తామని ప్రకటన చేసిన దృష్ట్యా వారిని మరలా అదుపులోకి తీసుకోవడం ఖాయమని స్పష్టంగా కనిపిస్తుంది.

నేడు వాహనాలు వేలం

విశాలాంధ్ర-సీతానగరం: స్థానిక పోలీస్ స్టేషన్లో ఒక ద్విచక్ర వాహనంకు (నేడు) సోమవారం వేలంపాట నిర్వహించడం జరుగుతుందని ఎస్ ఐ నీలకంఠం తెలిపారు. ఆసక్తి కలిగిన వారు వేలం పాటలో పాల్గొని వేలంపాట పాడవచ్చని చెప్పారు. మరిన్ని వివరాలకోసం పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని ఆయన కోరారు.

స్టేట్ మీట్ లో జాతీయస్థాయికి అర్హత సాధించిన నాగేంద్రరావు నాయుడు

విశాలాంధ్ర-మక్కువ: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గుంటూరు లో ఈ నెల 8న తారీఖున, రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్లో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా, గరుగుబిల్లి మండలం, నాగూర్ జెడ్ పి హెచ్ స్కూల్లో పీటిగా పనిచేస్తున్న మక్కువ మండలం వెంకట బైరిపురం గ్రామానికి చెందిన గేదెల నాగేంద్రరావు నాయుడు లాంగ్ జంగ్ విభాగంలో (3.56 మీటర్స్) స్టేట్ మీట్ లో జాతీయస్థాయికి అర్హత సాధించడం జరిగింది అలాగే త్వరలో చతిస్గడ్ లో జరగబోయే జాతీయ స్థాయి పోటీల లో పాల్గొననున్నారు. ఇందుకుగాను జడ్పీహెచ్ స్కూల్ నాగూర్ హెచ్ఎం ఈ. రాజేశ్వరరావు స్టాఫ్ సెక్రెటరీ బి.చంద్రమౌళి మరియు తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు అలాగే వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు మజ్జి. రామకృష్ణ గారు, సెక్రెటరీ ఎం.మురళి, ఎస్ జి ఎఫ్ అధ్యక్షులు డి టి గాంధీ, జిల్లా క్రీడల సమన్వయకర్త మంతెన వాసుదేవరావు నాయుడు, డిఎస్ డిఓ, కె తిరుపతిరావు జిల్లా పీఈటీలు పీడీలు అందరూ అభినందనలు తెలిపారు.

చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండించాలి

మన్యం జిల్లా సిపిఐ నాయకులు బుడితి అప్పలనాయుడు.

విశాలాంధ్ర-బెలగాం: ఎప్పుడో జరిగిన స్కిల్ డెవలప్మెంట్ స్కీంలో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ చంద్రబాబు నాయుడును సిఐడి వారితో అరెస్టు చేసి రాజకీయ కక్ష సాధింపులకు రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేయడం తగదని, రాజకీయ కక్ష సాధింపులకు ఆయా వ్యవస్థలను దుర్వినియోగం చేయటం, ప్రజాస్వామ్యంలో అప్రజాస్వామికంగా వ్యవహరించటం రాజనీతిగా భావించటం సమంజసం కాదని పార్వతీపురం మన్యం జిల్లా సిపిఐ నాయకులు బుడితి అప్పలనాయుడు అన్నారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ వ్యవస్థలను పాలకుల గుప్పేట్లలో పెట్టుకొని రాజకీయ కక్ష సాధింపులకు పూనుకుంటే జరిగే పరిణామాలు, ఇదే పోకడలు కొనసాగితే ఈ రాష్ట్రం, దేశంలో అల్లకల్లోలకు దారితీస్తాయని నియంత్రించవలసిన వ్యవస్థలు రాజకీయ క్రీనీడలో పావులు కాకూడదని అన్నారు. అరెస్టు చేయబడిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును హౌస్ అరెస్టు, అరెస్టులను చేసిన తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు ద్వారపురెడ్డి జగదీష్ (మాజీ శాసనమండలి సభ్యులు), మాజీ ఎమ్మెల్యే బి. చిరంజీవులు, పాలకొండ నియోజకవర్గం ఇంచార్జ్ నిమ్మక జయకృష్ణ కార్యకర్తలను బేషరతుగా విడుదల చేయాలని సిపిఐ పార్వతీపురం మన్యం జిల్లా తరుపున రాష్ట్ర ప్రభుత్వ చర్యలను ఖండించారు.

అరెస్టయిన టీడీపీ సీనియర్ నాయకులను పోలీసు స్టేషనుకి తరలింపు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ తో మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి మద్దతు నాయకులు, ఇటు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ మద్దతు నాయకులు ఎదురెదురుగా దేవి జంక్షన్ వద్ద టెంట్లు ఏర్పాటు చేసుకుని నిరాహారదీక్షల్లో ఆదివారం కూర్చున్నారు. ఎస్.కోట సీఐ బాల సూర్యారావు ఆధ్వర్యంలో ఎస్.ఐలు తారకేశ్వరరావు, జి.లోవరాజు, పోలీసు సిబ్బంది దీక్షల్లో కూర్చున్న ఉభయవర్గాలకు చెందిన టీడీపీ నాయకులను అరెస్టు చేసి పోలీసు స్టేషనుకి తరలించారు. పోలీసుల అదుపులో గొంప క్రిష్ణ, రాయవరపు చంద్రశేఖర్, గొంప వెంకటరావు, గుమ్మడి భారతి, జుత్తాడ రామసత్యం, ఇప్పాక త్రివేణి, ఎం.మంగరాజు, శ్రీనురాజు, కీలపర్తి హరి, మాజీ ఎమ్మెల్యే కోళ్ల వర్గం నుంచి టీడీపీ సీనియర్ నాయకులు జీఎస్ నాయుడు, కోటాన విజయ్, ఇందుకూరి శ్రీనురాజు, కాపుగంటి వాసు, చక్కా కిరణ్‌కుమార్, వాకాడ బాలు, వాకాడ మురళి, చెల్లయ్య, బంగారమ్మ తదితరులు ఉన్నారు. కోర్టులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి న్యాయం జరుగుతుందని గొంప క్రిష్ణ, జీఎస్ నాయుడు తదితరులు వ్యాఖ్యానించారు. వైసీపీ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, ఇప్పటికైనా సీఎం జగన్ రెడ్డి న్యాయబద్ధంగా పాలన కొనసాగించాలని హితవు చెప్పారు.

ప్రమాద బాధితుడికి ఆపన్న హస్తం

రూ.10వేల 500లు అందించిన గోల్డెన్ హార్ట్ ట్రస్ట్

విశాలాంధ్ర-వేపాడ : మండల కేంద్రం వేపాడ గ్రామానికి చెందిన గోల్డెన్ హార్ట్ ట్రస్ట్ సభ్యులు మరో సారి తమ ఉదారతను చాటుకున్నారు. గ్రామానికి చెందిన సిరిసిపల్లి అప్పలస్వామి ఇటీవల పెదముషిడివాడ గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి తీవ్రంగా గాయపడి మంచాన పడగా విషయం తెలుసుకున్న గోల్డెన్ హార్ట్ ట్రస్ట్ సభ్యులు రూ 10వేల 500లు ఉదారంగా అందజేశారు. ట్రస్ట్ సభ్యులు అందిస్తున్న సేవల పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు.

రైతులు పకృతి వ్యవసాయంపై దృష్టి సారించండి

రైతు సాధికారిక సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయ్‌కుమార్ కు సన్మానం

విశాలాంధ్ర-బొబ్బిలి : రైతులు పకృతి వ్యవసాయం పైన దృష్టి సారించాలని రైత్కుతు సాధికారి సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయ్ కుమా ర్ పిలుపునిచ్చారు. మండలం మెట్టవలస గ్రామాన్ని సందర్శించారు .ఇందులో భాగంగా బొబ్బిలి సబ్ డివిజన్లో జరుగుతున్న ప్రకృతి వ్యవసాయ విధానాలను సంబంధిత వ్యవసాయ శాఖ ఏడిఏ మజ్జి శ్యాంసుందర్ సిబ్బందితో మరియు రైతులతో సంభాషించి వివిధ రకాల పద్ధతుల్లో అవలంబిస్తున్న ప్రకృతి వ్యవసాయ విధానాలని తెలుసుకొని మరింత ఎక్కువ విస్తీర్ణంలో ఈ విధానాల్ని విస్తరించుటకు ఏ విధమైన చర్యలు చేపట్టాలని అక్కడ ఉన్న రైతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మన పంటలకు పంటల ముందుగా నవధాన్యాలు వేసుకోవడం వలన ఎంత ఉపయోగము కలదు అనే విషయంపై రైతులకు వివరించారు . ఈ సందర్భంగా డాక్టర్ స్వామినాథన్ ఫౌండేషన్ ఆయనకు డాక్టర్ స్వామినాథన్ అచీవ్మెంట్ అవార్డు ప్రకటించిన సందర్భముగా వ్యవసాయ శాఖ వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు గ్రామ పెద్దలు సర్పంచ్ పువ్వల మాధవరావు మరియు వైస్ ఎంపీపీ అరసాడ శంకర్రావు మరియు జిల్లా వ్యవసాయ అధికారి వీటి రామారావు చేతుల మీదుగా సన్మోంచారు . ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రబందుకులు ఆనందరావు మరియు ఉత్తర కోస్తా ఆంధ్ర జిల్లాల ప్రకృతి వ్యవసాయ కోఆర్డినేటర్ ఏడిఏ ప్రకాష్ , మరియు హేమ సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ శంకుస్థాపన

విశాలాంధ్ర-విజయనగరం : విజయనగరం ప్రభుత్వ మెడికల్ కళాశాల పక్కన జర్నలిస్ట్ హౌసింగ్ కాలనీలో టిటిడి నిధులతో నిర్మాణం కానున్న వెంకటేశ్వరస్వామి ఆలయానికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ కర్రోతు రాధామణి శంకుస్థాపన పూజలు జరిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం సౌజన్యంతో శ్రీశ్రీశ్రీ విజయ వర సిద్ది వెంకటేశ్వరస్వామి వారి ఆలయం జర్నలిస్ట్ కాలనీలో నిర్మాణం కావటం అదృష్టమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల అన్నారు. జిల్లా పరిషత్ చైర్మెన్ మజ్జి శ్రీనివాసరావు, బోరు బావిని ఎం.పి. బెల్లాన చంద్రశేఖర్ కాలువని మంజూరు చేశారని, మరిన్ని ఇళ్ల నిర్మాణాలు జరిగిన తరువాత పలు మౌలిక వసతులు కల్పిస్తామని కోలగట్ల హామీ ఇచ్చారు. మేయర్ విజయలక్ష్మి, కార్పొరేటర్ రాధామణి, లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జి, పలువురు వైసిపి, టిడిపి నాయకులు జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. తొలుత సీనియర్ జర్నలిస్ట్ కళ్యాణ్ రామ్ దంపతులు శంకుస్థాపన అర్చన జరిపారు. అతిథులను అధ్యక్షులు బూరాడ శ్రీనివాసరావు కృతజతలు తెలిపారు.

నేటి బంద్ ను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పార్వతీపురం: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్టులకు నిరసనగా, టిడిపి రాష్టనాయకులు బందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో సోమవారం పార్వతీపురం నియోజకవర్గ పరిధిలో జరుగనున్న బందును విజయవంతం చేయాలని టిడిపి నియోజక వర్గ ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర పిలుపునిచ్చారు. నియోజక వర్గంలోని నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ప్రజలు సోమవారం జరుగనున్న బంద్ కి పెద్దఎత్తున పాల్గొని సహకరిం చవలసిందిగా కోరారు.

మాజీ ఎమ్మెల్సీ జగదీష్ గృహ నిర్భంధం

విశాలాంధ్ర-పార్వతీపురం: టీడీపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అరెస్టు దృష్ట్యా రెండోరోజు టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,మాజీ ఎమ్మెల్సీద్వారపురెడ్డి జగదీష్ ను ఆయన ఇంటివద్దనే గృహ నిర్బంధం చేసినట్లు పట్టణ సిఐ కృష్ణారావు,ఎస్ఐ దినకర్, సింహాచలంలుతెలిపారు.జిల్లా ఎస్పీ అదేశాలు సూచనలు మేరకు అప్రమత్తంగా ఉండి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు.ఆయన ఇంటి వద్ద పోలీస్ సిబ్బంది ఏర్పాటు చేశారు. చంద్రబాబును అరెస్టు చేయడం అక్రమంఅని, ఆయనకు న్యాయం జరుగుతుందని చెప్పారు. ధర్మం గెలుస్తుందన్నారు.ఇదిలా ఉండగా నియోజక వర్గంలోని పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పుర ప్రముఖులు,పెద్దఎత్తున జగదీశ్ ఇంటికి విచ్చేసి చంద్రబాబుకు బెయిల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయనకు న్యాయం జరుగుతుందని వారంతా తెలిపారు.

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ..

చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల..

విశాలాంధ్ర-శృంగవరపుకోట : అక్రమంగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని సీఐడీ అరెస్టు చేయడం ద్వారా రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని వైసీపీ ప్రభుత్వం ఖూనీ చేసేసిందని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఎస్.కోట నియోజకవర్గ ఇంచార్జ్ కోళ్ల లలితకుమారి ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్, టీడీపీ శ్రేణులు ప్లకార్డులు పట్టుకుని... నినాదాలు చేస్తూ, శృంగవరపుకోట లోని ఆర్టీసి కాంప్లెక్స్ నుండి దేవి కూడలి వద్ద గల నాలుగు రోడ్ల జంక్షన్ వరకూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఎస్.కోట దేవి జంక్షన్ వద్ద మానవహారం నిర్వహించి, వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే లలిత కుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుపై కక్ష తీర్చు కొనేందుకు స్కిల్ డెవలప్మెంట్ కేసును తీసుకొచ్చి నిజానికి పాతరేసి, చంద్రబాబును అరెస్టు చేశారని విమర్శించారు. ఇంతకు ఇంత వైసీపీ ప్రభుత్వ పెద్దలు అనుభవిం చక తప్పదని హెచ్చరించారు. కోర్టులపై తమకు నమ్మకం ఉందని, చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంల బయటకు వస్తారని వెల్లడించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అభ్యర్థి బిశెట్టి అరుణ, ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, మాజీ వైస్ ఎంపీపీ నానిగిరి రమణాజీ, ఎస్.కోట గ్రామ కమిటీ అధ్యక్షులు కొనదం మల్లేశ్వరరావు, విశాఖ టీడీపీ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాపుగంటి శ్రీనివాసరావు, ఐటీడిపి రాష్ట్ర కార్యదర్శి చెక్కా కిరణ్ కుమార్, ఎస్.కోట గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు పొట్నూరు అప్పలరాజు (సాయిరాం), ఐటీడిపి నియోజకవర్గ కార్యదర్శి అనకాపల్లి చెల్లయ్య, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు వాకడ బాల ఈశ్వర్ భరత్, వార్డు మెంబర్ యలమంచిలి అక్కునాయుడు, యువత ఎస్.టి.ఆర్. బ్రహ్మాజీ, పెదగాడ రాజు, వెలమ కార్పోరేషన్ డైరెక్టర్ కొట్టాన విజయ్ కుమార్, లక్కవరపుకోట మండల పార్టీ అధ్యక్షుడు చొక్కాకుల మల్లు నాయుడు, కార్యదర్శి కొట్యాడ ఈశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, మాజీ ఎంపీపీ కొల్లు వెంకటరమణ మూర్తి, మాజీ ఎంపీటీసీ మళ్ళా రామకృష్ణ, ఖాశాపేట సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, ఎల్.కోట మండల తెలుగుయువత అధ్యక్షులు శ్రీనాథ్ రాజేష్, ఎల్.కోట మండల పార్టీ ఉపాధ్యక్షులు తూర్పాటి రామారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, తదితరులు పాల్గొన్నారు.

రిలే నిరాహారదీక్షలను భగ్నం చేసిన పోలీసులు..

దీక్షకు కూర్చున్న టీడీపీ నాయకులను అరెస్ట్ చేసి స్టేషనుకి తరలించిన పోలీసులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆదివారం ఉదయం ఎస్ కోట జంక్షన్ కూడలిలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్షలో కూర్చున్న నాయకులను సీఐ బాల సూర్యారావు ఆధ్వర్యంలో పోలీసులు అరెస్టు చేసి పోలీసు స్టేషనుకి తరలించారు. ముందస్తు చర్యల్లో భాగంగా ఎస్.కోట సి.ఐ సూర్యారావు తన వెంట ఎస్.ఐలు తారకేశ్వరారావు, లోవరాజు తమ బలగాలతో వచ్చి దీక్షను నిలుపుదల చేయించి, దీక్షకు సంబంధించి వేసిన టెంట్లు తొలగించి ప్రాంగణాన్ని ఖాళీ చేయించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు జీఎస్ నాయుడు, విజయ్, కిరణ్, శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేయడం, వారికి మద్దతుగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష చేయకుండా పోలీసులతో ఇలా చేయడం జగన్మోహన్ రెడ్డి చేతకాని, అసమర్ధత, పిరికిపంద చర్యని విమర్శించారు. అనంతరం స్థానిక దుర్గాదేవి ఆలయంలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఆరోగ్యం బాగుండాలని, తిరిగి ఎటువంటి ఇబ్బందులు పడకుండా చూడాలని ముక్తకంఠంతో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు జీఎస్ నాయుడు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, వైస్ ఎంపీపీ నానిగిరి రమణాజీ, కొనదం మల్లేశ్వరరావు, సీహెచ్. సుబ్బారావు, సీనియర్ నాయకులు కాపుగంటి శ్రీనివాస్, చక్కా కిరణ్ కుమార్, విజయ్, వాకాడ బాలు, వాకాడ మురళి, బంగారమ్మ, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

టిడిపి శ్రేణులును గృహ నిర్బంధం చేయటం సిగ్గు చేటు

టీడీపీ జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున ధ్వజం

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లిలో అనధికార కర్ఫ్యూ విధిస్తున్నారా? అని టీడీపీ జిల్లా అధ్యక్షులు, చీపురుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కిమిడి నాగార్జున ప్రశ్నించారు. కర్ఫ్యూ పెట్టడం వైసిపి నాయకులు కు అలవాటేనని.. అంతకుమించి వారికి పాలన చేతకాదని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో... శనివారం ఉదయం నుంచి పోలీసులు ఎక్కడికక్కడ ఆంక్షలు విధించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం నుంచి చీపురుపల్లిలోని నాగార్జున ఇంటి వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్న పోలీసులు నాగార్జున ను హౌస్ అరెస్ట్ చేశారు. ఇంటి పరిసరాల వద్దకు నాయకులను, కార్యకర్తలను వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. అటువైపుగా ఎవరినీ వదలకపోవడం.. ఇటుగా ఎందుకు వస్తున్నారంటూ ప్రశ్నించడంతో సామాన్య ప్రజలు సైతం రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వ వైఖరిపై టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. అనధికారికంగా కర్ఫ్యూ విధించాలని మంత్రి బొత్స ఏమైనా ఆదేశించారా? అని ప్రశ్నించారు. పదవీ వ్యామోహం, స్వార్థ ప్రయోజనాల కోసం గతంలో కర్ఫ్యూ విధించి ప్రజలను ఇబ్బందులకు గురి చేసిన చరిత్ర ఆయనదన్నారు. కిలోమీటర్ల మేర ఆంక్షలు పెట్టి, ఇప్పుడు ప్రజలను ఇబ్బందులకు గురి చేయాల్సిన అవసరం ఏం వచ్చిందని ప్రశ్నించారు. అధికారం ఉంది కదాని చట్టాన్ని వారి చేతుల్లోకి తీసుకోవడం భావ్యం కాదన్నారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని తెలిపారు. ప్రజా కోర్టులో వైసీపీకి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలో సైకో పాలన నడుస్తోందని విమర్శించారు. జిల్లా లో టిడిపి శ్రేణులును గృహనిర్బంధం చేయటం దారుణం అన్నారు.

పర్యవేక్షణ లోపమా! ... ఉపాధ్యాయుల బరితెగింపా?

విశాలాంధ్ర-కురుపాం: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పర్యవేక్షణ లోపమా లేకా ఉపాధ్యాయుల బరితెగింపా అన్నది సమగ్రమైన విచారణ జరిపి సంబంధించిన వసతి గృహం సంరక్షణ అధికారి ,ప్రదానోపాధ్యాయులు పై కఠిన చర్యలు చేపట్టాలని ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులు ఆరిక చంద్రశేఖర్ ,పల్ల సురేష్ ,దుక్క సీతారాం, ఇంటికుప్పల రామకృష్ణ, దోని సురేష్ డిమాండ్ చేశారు. ఆదివారం ప్రకటన విడుదల చేశారు. శనివారం గుమ్మలక్ష్మీ పురం మండలం కేదారిపురం కోలని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో చదువుతున్న పదిమంది గిరిజన విద్యార్థినీలను ఓ ఉపాధ్యాయురాలు తన కుమారుడితో కారులో పంపించడం... ఎల్విన్పేట పోలీసులు వాహనాలు తనిఖీ లో అత్యధిక మంది ఒకే కారులో వెళుతూ పట్టుబడటం ,విద్యార్థులు వివరాలు కనుక్కోవడం ,స్టేట్మెంట్ రికార్డు చేసి తిరిగి పాఠశాల కు పంపటం పై అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి.అయితే తన సొంత పొలంలో పనిచేయించడానికా! లేక ఇంకేమైనా కారణాలు ఉన్నాయా! అని అనుమానాలు రేకిస్తున్నాయని , ఆ కారు లో ఏ ఉపాధ్యాయరాలు కూడా తోడు లేకుండా విద్యార్థినీలకు పంపించిన ఉపాధ్యాయులపై ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వారు స్పందించి పూర్తిస్థాయిలో విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాము. అలాగే ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులు ను ఇతర పనులు కు పలుచోట్ల వినియోగిస్తుండటం పై మండిపడ్డారు.

నియోజకవర్గ ఇంచార్జి గృహ నిర్భంధం

విశాలాంధ్ర,పార్వతీపురం: టీడీపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అరెస్టు దృష్ట్యా రెండోరోజు టీడీపీ నియోజక వర్గ ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర ను ఆయన ఇంటివద్దనే గృహనిర్బంధం చేసినట్లు పట్టణ సిఐ కృష్ణారావు,ఎస్ఐ దినకర్ లు తెలిపారు.జిల్లా ఎస్పీ అదేశాలు సూచనలు మేరకు అప్రమత్తంగా ఉండి తగు చర్యలు తీసుకోవడంజరుగుతుందని చెప్పారు.స్థానిక వెంకమ్మపేట వద్ద ఆయనఇంటి వద్ద పోలీస్ సిబ్బంది ఏర్పాటు చేశారు. చంద్రబాబును అరెస్టు చేయడం అక్రమంఅని, ఆయనకు న్యాయం జరుగుతుందని, ధర్మం గెలుస్తుందని చెప్పారు. ఇదిలా ఉండగా నియోజక వర్గంలోని పలువురుటిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున విజయ్ చంద్ర ఇంటికి విచ్చేసి చంద్రబాబుకు బెయిల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయనకు న్యాయం జరుగుతుందని చెప్పారు.

సమగ్ర శిక్ష, కెజిబివి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సమగ్ర శిక్షా, కెజిబివి లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ , పార్ట్ టైం ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం ఆదివారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు వేడుకోలు దీక్ష కార్యక్రమం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఎ పి సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగింది. వేడుకోలు దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి ఏపీ సమగ్ర శిక్ష అభియాన్ కాంటాక్ట్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి కాంతారావు, సి ఆర్ ఎం టి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే గురువులు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు ప్రజా సంకల్ప పాదయాత్రలో దారిపొడుగున కలిసినప్పుడు మన ప్రభుత్వం వస్తుంది మీ అందరి సమస్యలు తీరుస్తుందని చెప్పి అధికారంకు వచ్చారని అధికారానికి వచ్చి 4 సంవత్సరాలు అవుతున్న సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించలేదన్నారు. మోడల్ స్కూల్స్, యూనివర్సిటీలు, కేజీబీవీలు, సొసైటీలో పనిచేసిన కాంట్రాక్ట్ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ అమలు చేస్తామని జీవో నెంబర్ 40ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం సమగ్ర శిక్ష సొసైటీ కేజీబీవీ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్స్ అమలు చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి తోడు విద్యారంగంలో తీసుకొస్తున్న మార్పుల్లో భాగంగా అన్ని విభాగాల ఉద్యోగులు రేసనాలైజేషన్ పేరుతో కుదించి ఉన్న ఉద్యోగాలను తొలగించే ప్రయత్నాలు చేస్తున్నదని గత మూడు నెలలుగా సమగ్ర శిక్ష, కెజిబివి కాంట్రాక్ట్ ఉద్యోగులకు జీతాలు చెల్లించకపోవడం చాలా దారుణమని అన్నారు. చాలీచాలని జీతాలతో ఉద్యోగం చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు మూడు నెలలుగా జీతాలు చెల్లించకపోతే ఎలా బతకాలి అని ప్రశ్నించారు. రోజుకొక కొత్త యాప్ తీసుకొచ్చి పని ఒత్తిడి పెంచిన ప్రభుత్వం జీతాలు మాత్రం సకాలంలో చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె వి ఆర్ కె ఈశ్వరరావు , ఎ పి స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు జి అప్పలసూరి మద్దతు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏ లక్ష్మ నాయుడు, సి ఆర్ ఎం టి ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసరావు, కంప్యూటర్ ఆపరేటర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్ అసోసియేషన్ బి రవీంద్ర, ప్రమీల, పోలినాయుడు, మెసెంజర్ యూనియన్ నాయకులు గణేష్, ఎస్ రమాదేవి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

పలు చోట్ల పూజలు

విశాలాంధ్ర-విజయనగరం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ ఆదివారం టీడీపీ జిల్లా పార్టీ కార్యాలయం అశోక్ గా బంగ్లాలో పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.అలాగే కోట జంక్షన్ లో హజరత్ డెంఘే షావలి బాబా దర్గా లో, కె.ఎల్.పురం లో గురునానక్ బాబా మందిర్ లో పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.జమ్ము లో మారమ్మ పేరంటాలు కోవెలలో పూజలు చేసి, స్థానిక పార్టీ నాయకులు రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. పట్టణం పల్ నగర్ లో ముత్యాలమ్మ గుడిలో, కనపాక లో శ్రీ లక్ష్మి గణపతి కోదండరామా షిరిడి సాయి నిలయం లో, తోటపాలెం ఇంద్రా నగర్ ఆంజనేయస్వామి కోవెలలో, కొత్తపేట బంగారమ్మ కోవెలలో తదితర ప్రాంతాలలో స్థానిక పార్టీ శ్రేణులు పూజలు నిర్వహించారు. పార్టీ మాజీ నగర అధ్యక్షులు కర్రోతు వెంకట నరిసింగరావు పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.

ఆంజనేయస్వామి గుడిని ప్రారంభించిన డీసీసీబీ చైర్మన్

విశాలాంధ్ర-వేపాడ: మండలం లోని నల్లబిల్లి పంచాయితీ శివారు చిన నల్లబిల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయస్వామి గుడిని డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చిన రాము నాయుడు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేందుకు ఆధ్యాత్మిక సేవలు తప్పనిసరన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం 12గంటల నుంచి ఏర్పాటు చేసిన అన్నసమారాధనలో భక్తులు వేలాదిగా పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు.

లిటిల్ చిల్డన్స్ హోం లో విద్యార్థులకు అన్నదానం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : కృష్ణాష్టమి ముగింపు సంబరాల్లో భాగంగా ఆదివారం జిల్లా యాదవ సంక్షేమ సంఘం. అధ్యక్షులు మన్యాల కృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలోని కంటోన్మెంట్ సెయింట్ మేరీస్ స్కూల్ ప్రక్కన లిటిల్ చిల్డ్రన్స్ హోం లో విద్యార్థులకు అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యాదవ హక్కుల పోరాట సమితి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు ఇసరపు శేఖర్ యాదవ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శేఖర్ యాదవ్ మాట్లాడుతూ గత 50 సంవత్స రములుగా మన్యాల కృష్ణ అధ్యక్షతన పలు సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో,బోణి అప్పారావు యాదవ్, పూడి రాజు యాదవ్ , మన్యాల రామకృష్ణ యాదవ్ పాల్గొన్నారు. ముద్దాడ నారాయణ యాదవ్ పాల్గొనడం జరిగింది.

ఘనంగా ముగిసిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: శ్రీకృష్ణ నిజతత్వం తెలుసుకోవడమే సర్వ జీవరాశులు ముక్తికి సోపానం అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు జి. ఈశ్వర్ కౌశిక్ అన్నారు. త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రతి ఒక్కరూ చదవాలని వారు కోరారు. ప్రబోధ సేవా సమితి- ఇందు జ్ఞాన వేదిక జిల్లా శాఖ అధ్యక్షులు వానపల్లి శంకర్రావు ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ప్రబోధనంద యోగీశ్వరుల దివ్య ఆశీస్సులతో ఈ నెల 6న గురజాడ కళాభారతి ఆవరణంలో ప్రారంభమయ్యాయి.ఐదు రోజులపాటు ఈ వేడుకలు అనంతరం ఆదివారం ఊరేగింపుతో ముగిశాయి. ఈ ఐదు రోజులు కళావేదిక వద్ద శ్రీకృష్ణుడుకు ప్రత్యేక పూజలు, ఆరాధనలు, ప్రవచనాలు, ఆధ్యాత్మిక నాటికలు నృత్యాలు చేపట్టారు. ముందుగా ఆయన కళావేదిక వద్ద నుంచి స్వామివారి పల్లకి సేవ లో పాల్గొని ప్రారంభించారు. ఈ ఊరేగింపు కళా వేదిక నుంచి కోట మూడు లాంతర్లు..ఎంజి రోడ్డు నెహ్రూ పార్కు మీద కళా వేదికకు చేరుకుంది..ఆయా ప్రాంతాలలో భక్తులు స్వామివారికి బ్రహ్మరథం పట్టారు. అనంతరం వార్కి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ ఊరెగింపు లో చిన్నారులు శ్రీకృష్ణ వేషధారణలు.. కోలాటం ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు లు స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం నాయకులు కరుమజ్జి సాయికుమార్, సేవా సమితి సభ్యులు సివిఎస్ నాయుడు, రాజేష్, ప్రసాద్, ఆదినారాయణ, సూరిబాబు, రాజేష్, వెంకటేష్ తదితరుల పాల్గొన్నారు.

చీపురుపల్లిలో సామూహిక నిరాహార దీక్షలు భగ్నం

విశాలాంధ్ర-చీపురుపల్లి: టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చీపురుపల్లిలో పార్టీ నాయకులు చేపట్టిన సామూహిక నిరాహార దీక్షలను పోలీసులు భగ్నం చేశారు. ఆదివారం ఉదయం నుంచి పోలీసులు ఎన్ని నిర్బంధాలు విధించినప్పటికీ.. ఆంక్షలను తెంచుకుని పార్టీ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జి కిమిడి నాగార్జున సూచనలుతో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణ వద్ద నిరాహారదీక్షకు దిగారు. తక్షణమే చంద్రబాబు నాయుడును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కొద్దిసేపటికే పోలీసులు పెద్దఎత్తున అక్కడికి చేరు కుని, దీక్షను విరమించాలని కోరారు. ఇందుకు టీడీపీ నాయకులు ససేమిరా అన్నారు. దీంతో పోలీసులు దౌర్జన్యంగా దీక్షను భగ్నంచేశారు. టీడీపీ కార్యకర్త లను అక్కడి నుంచి పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీక్షలో కూర్చున్న టిడిపి నాయకులు పై బైండవర్ కేసులు పెట్టారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా నెల్లిమర్లలో ఆందోళన

విశాలాంధ్ర-నెల్లిమర్ల: టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టుని నిరసిస్తూ నెల్లిమర్ల రామతీర్థం జంక్షన్ వద్ద రహదారిపై ఆదివారం టిడిపి శ్రేణులు ఆందోళనకు దిగారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళ్ళర్పించి ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా పోలీసులు రంగప్రవేశం చేసి డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు, నాయకులు సువ్వాడ రవిశేఖర్, గేదెల రాజారావు, లెంక అప్పలనాయుడు, బయిరెడ్డి లీలావతి నాయకు లను అరెస్టుచేసి నెల్లిమర్ల పోలీస్టేషన్ కి తరలించారు.

గృహ నిర్బంధంలో టిడిపి మండల నాయకులు

టిడిపి నేతలకు పోలీసులకు మధ్య వాగ్వాదం

విశాలాంధ్ర-పాచిపెంట : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మరియు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా రెండో రోజు కూడా నిరసన కార్యక్రమం టిడిపి మండల అధ్యక్షుడు పిన్నింటి ప్రసాద్‌బాబు ఇంటి వద్ద నిర్వహించారు. సాలూరు వెళ్లేందుకు టిడిపి నాయకులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకో వడంతో కొద్ది సేపు వారి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.టిడిపి నాయకులకు పోలీసులు సర్ది చెప్పడంతో ఇంటి వద్దే నిరసన కార్యక్రమం ను నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో టిడిపి ఎస్టీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు మరియు మాజీ జడ్పీటిసి మంచాల పారమ్మ, టిడిపి మండల యూత్ నాయుకు లు షేక్ శుభాని, మద్దు నూక రాజు, మిర్తి వలస సర్పంచ్ ప్రతినిధి కొత్తల పోలినాయుడు, టిడిపి నాయుకులూ దండి మోహన రావు, రౌతు తిరుపతి నాయుడు, పిన్నింటి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఎమర్జెన్సీని మించిన పరిస్థితులు

చంద్రబాబు అక్రమ అరెస్టుపై కాగడాల ర్యాలీలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ

విశాలాంధ్ర- శృంగవరపు కోట: చంద్రబాబు అరెస్టుతో జగన్ అన్ని హద్దులు దాటేశారని, రాష్ట్రంలో ఎమర్జెన్సీని మించిన పరిస్థితులు కల్పించారని తెలుగుదేశం రాష్ట్ర పార్టీ కార్యదర్శి గొంప క్రిష్ణ విమర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ శృంగవరపుకోటలో తెదేపా శ్రేణులతో కలిసి యువనేత గొంప క్రిష్ణ, నాయకులు, భారీగా తరలివచ్చిన మహిళలు కాగడాలు పట్టుకుని శుక్రవారం రాత్రి ఎస్.కోట పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి పోలీసు స్టేషన్ వరకు నిరసన ర్యాలీ చేశారు. దేవి జంక్షన్ సమీపంలో అన్న ఎన్టీఆర్ విగ్రహానికి గొంప పూలమాల వేసి కాగడాలు ప్రదర్శించారు. అనంతరం గొంప క్రిష్ణ మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టుతో జగన్ అన్ని హద్దులు దాటేశారు. ప్రజా స్వామ్యానికి చీకటిరోజన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఎటువంటి ఆధారాలు లేకుండా చంద్రబాబుని ఏ చట్ట ప్రకారం అరెస్టు చేశారో సీఐడీ పోలీసులు తెలపాలన్నారు. ఆధారాలు లేకుండా కేసులు బనాయించి అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని ఆరోపించారు. స్కిల్ డెవలప్మెంట్ కుంభకోణం జరిగిందనేది ప్రచారం తప్పా ఇందులో ఎలాంటి వాస్తవం లేదన్నారు. ఇది కావాలని రాజకీయ కక్షతో చేసిన పని అని గుర్తు చేశారు. జగన్ నిరంకుశ, అరాచక చర్యలకు ప్రజాకోర్టులో మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. చేతకాని ఈ వైసీపీ ప్రభుత్వం తెదేపా నాయకులను అరెస్టు చేసి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయాన్ని అడ్డుకోలేరని, ఓడిపోతామని గమనించిన జగన్ రెడ్డి నిలువరించడానికి చేసే ప్రయత్నమే ఈ అక్రమ అరెస్ట్ అని స్పష్టం చేశారు. జగన్మోహన్ రెడ్డికి ప్రజలు సరైన గుణపాఠం చెప్పే రోజు తొందరలోనే ఉందని గొంప క్రిష్ణ అన్నారు. ఈ నిరసనలో టీడీపీ సీనియర్ నాయకులు రాయవరపు చంద్రశేఖర్, గొంప వెంకటరావు, మండల కార్యదర్శి జుత్తాడ రామసత్యం, మాజీ ఎంపీటీసీ ఆదారి రమేష్, ఆదారి ఉమామహేశ్వరరావు (గోపాలపల్లి సర్పంచ్), గనివాడ సన్యాసినాయుడు (వినాయకపల్లి సర్పంచ్), కోరుకొండ శ్రీనివాస్ రావు, త్రినాథ్, ఎస్.కోట టౌన్ టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు ఎం. మంగరాజు, పెంటకోట స్వామినాయుడు (ధర్మవరం తెలుగుదేశం నాయకులు), గోగాడ వెంకటరావు, బొబ్బిలి శ్రీను, మేడపర్తి శ్రీను, సిరికి సన్యాసినాయుడు, కిలపర్తి హరి, శృంగవరపుకోట నియోజకవర్గం టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.